

నూతన మేనేజర్‌ను సన్మానిస్తున్న ఏజెంట్ శ్రీధర్

## రక్షణతో కూడిన ఉత్పత్తికి కృషి చేయాలి

శ్రీరాంపూర్, నవంబర్ 9 : సింగరేణి సీఎండీ, డైరెక్టర్ల స్ఫూర్తి జీఎం సూచనలతో రక్షణతో కూడిన ఉత్పత్తి, ఉత్పాదకతకు కృషి చేయాలని శ్రీరాంపూర్ ఆర్కే 5 గ్రూప్ ఆఫ్ ఏజెంట్ శ్రీధర్ పేర్కొన్నారు. శనివారం శ్రీరాంపూర్ ఆర్కే 5గని మేనేజర్‌గా బదిలీపై వచ్చిన సుధీర్‌ను ఏజెంట్ శ్రీధర్ సన్మానించి సత్కరించారు. అనంతరం గనిలో అధిక ఉత్పత్తికి కృషి చేసిన కార్మికులకు ప్రోత్సాహక బహుమతులు అందించారు. ఆర్కే 5గని రక్షణ, ఉత్పత్తిలో అగ్రగామిగా నిలుస్తుందన్నారు. ఇదే స్ఫూర్తిని కొనసాగిస్తూ గని లక్ష్యాలు సాధించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సేఫ్టీ ఆఫీసర్ రాందాస్, సీనియర్ పీవో రణదీప్‌గౌడ్, ఈఈ సారయ్య, అదనపు మేనేజర్ శివయ్య, సహాయ మేనేజర్ వినయ్‌రెడ్డి, ఏఐటీయూసీ పిట్ కార్యదర్శి నర్సింగారావు పాల్గొన్నారు.

## అమరవీరుల సంస్మరణ సభను విజయవంతం చేయాలి

### ఐఎఫ్‌టీయూ రాష్ట్ర అధ్యక్షుడు బ్రహ్మానందం

శ్రీరాంపూర్, నవంబర్ 9 : ఈ నెల 10న మంచిర్యాల మార్క్స్ భవన్‌లో జరిగే అమరవీరుల సంస్మరణ సభకు ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్‌టీయూ) రాష్ట్ర అధ్యక్షుడు బ్రహ్మానందం కోరారు. శనివారం శ్రీరాంపూర్ కాలనీలోని ఐ ఎఫ్‌టీయూ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఆదివాసీ హక్కుల హక్కు కోసం, పేదల కోసం కాంట్రాక్టు కార్మికుల సమస్యల పరిష్కారానికి ఐఎఫ్‌టీయూ నిరంతరం పోరాడుతుందన్నారు. ఐఎఫ్‌టీయూ నాయకులు అప్పారావు, శంకర్, రాజయ్య, బాపు, తిరుపతి, అప్పలరాజు, కనకయ్య, సురేశ్, బక్కయ్య, ఐలయ్య, రమేశ్, రాజు, ఈశ్వరయ్య, కిరణ్, రమా, రాజకళ, శోభ, లలిత, సత్తక్క, శిరీష, కవిత పాల్గొన్నరు.

## రక్షణలో ఏరియాను ప్రథమ స్థానంలో నిలపాలి



గోలేటి జీఎం కార్యాలయంలో మాట్లాడుతున్న బెల్లంపల్లి ఏరియా జీఎం శ్రీనివాస్

రెబ్బెన, నవంబర్ 9: బెల్లంపల్లి ఏరియా లోని ఉద్యోగులు రక్షణతో కూడిన విధులు నిర్వహించి ఏరియాను రక్షణలో ప్రథమ స్థానంలో నిలపాలని బెల్లంపల్లి ఏరియా జీఎం ఎం.శ్రీనివాస్ అన్నారు. ఏరియాలోని గోలేటి జీఎం కార్యాలయంలో శనివారం సాయంత్రం ఏరియాలోని అన్ని శాఖల అధికారులతో 55వ వార్షిక రక్షణ పక్షోత్సవాల సమీక్షా సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. గనుల్లో ఉద్యోగుల రక్షణకు సింగరేణి పటిష్ట చర్యలు చేపడుతుందన్నారు. ఉద్యోగులు ఇంటి నుండే రక్షణ పరికరాలు ధరించి విధులకు హాజరయ్యేలా అవగాహన కల్పించాలని సూచించారు. ఖైర్‌గూడ పీవో ఎం.నరేందర్, ఏరియా ఇంజినీర్ భీంరావుజాడే, ఏరియా సెక్యూరిటీ అధికారి ఉమాకాంత్, పర్సనల్ మేనేజర్ రెడ్డిమల్ల తిరుపతి, డీజీఎం(ఐఈడీ) ఉజ్వల్‌కుమార్‌బెహారా, ఏరియా సర్వే అధికారి చంద్రశేఖర్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.























